महर्षि दयानन्द ने किसी एक क्षेत्र में ही कार्य नहीं किया अपितु उन्होंने समग्र क्रान्ति की थी। धार्मिक अज्ञान, अन्धविश्वास, कुरीतियां, पाखण्ड आदि तो उन्होंने दूर किये ही, इसके साथ उन्होंने ज्ञान का अजस्र स्रोत ईश्वरीय ज्ञान वेद का भी पुनरुद्धार किया। यह वेद ज्ञान मनुष्य का सर्वस्व व सर्वाधिक मूल्यवान एवं उपयोगी वस्तु है जिससे इस जीवन की उन्नति के साथ मष्त्यु के पश्चात मोक्ष की उपलब्धि भी हो सकती वा होती है। संसार उनके समय में ईश्वर के सत्य स्वरूप से अनभिज्ञ था। जीवात्मा और प्रकषति का स्वरूप भी प्रायः लोगों को ज्ञात नहीं था। हमारे अपने पण्डे–पुजारी वेद ज्ञान से शून्य थे और धर्म सम्बन्धी मनमानी करते थे। दलितों पर घोर अन्याय किया जाता था। मातष शक्ति व दलित भाई बहिनों सहित क्षत्रिय व वैश्यों को भी वेदाध्ययन से वंचित कर दिया गया था। कर्मणा ब्राह्मणों का देश व समाज में सर्वत्र अभाव था और जन्मना ब्राह्मण वेदाध्ययन करते नहीं थे। किसी को न वेद कण्ठस्थ थे और न ही वेद के मन्त्रों के सत्य अर्थो का ही ज्ञान था। चेतन ईश्वर को भुलाकर उसका स्थान पाषाण की मनुष्य निर्मित मूर्तियों ने ले लिया था। इसका जो परिणाम होना था वह सत्य इतिहास पढ़ने पर विदित होता है। उनके समय में शारीरिक, बौद्धिक, चारित्रिक, मानसिक, अध्यात्मिक व सामाजिक पतन की पराकाष्ठा थी। यहां तक हुआ कि एक माता का पुत्र मर गया। उस माता के पास कफन तक के लिए भी धन व वस्त्र नहीं था, विधि विधान के अनुसार अन्त्येष्टि तो बहुत दूर की बात थी। अपनी आधी धोती फाड़कर उसमें उस माता ने अपने पुत्र के शव को लपेट कर गंगा नदी में बहा दिया और ऐसा करके अपनी धोती का वह भाग वापित हटा लिया जिससे उसे सीकर वह अपने शरीर को ढक सके। देश में आये इस दुर्दिन का कारण वेदों के ईश्वरीय ज्ञान का हमारे ब्राह्मणों द्वारा अनादर करना था। यदि वह वेदाध्ययन से जुड़े रहते, जैसे महाभारत काल तक जुड़े रहे थे तो यह दुर्दिन कदापि न आता। केवल मूर्तिपूजा का अज्ञान व अन्धविश्वास ही नहीं था अपितु जन्मना जातिवाद ने भी मनुष्यों को निर्बल व असंगठित किया जिसका लाभ विदेशियों और विधर्मियों ने हमारा शोषण, अपमान व धर्मान्तरण कर किया। इसके साथ ही मष्तक श्राद्ध व फलित ज्योतिष जैसी कुरीतियों से भी देश को भारी हानि हुई है। अज्ञान व अन्धविश्वास से सदा सर्वदा हानि ही होती है, लाभ किसी को कभी नहीं होता। महर्षि दयानन्द ने इन सभी अन्धविश्वासों के विरुद्ध आवाज उठाई और इनसे देश को मुक्त कराने का प्रयास किया जिसका परिणाम 30 अक्तूबर, 1883 ई. को एक षडयन्तत्र के अर्न्तगत विष देकर उनकी मष्त्यु का होना था। महर्षि दयानन्द ने हमें अन्धविश्वास व अज्ञान के निवारण तथा समाज व देश को सशक्त करने के लिए हमें हथियार के रूप में सत्यार्थ प्रकाश, ऋग्वेदादिभाष्य भूमिका, वेदों का भाष्य, संस्कार विधि, गोकरूणाविधि, व्यवहारभानु, पाणिनी–महाभाष्य–निरुक्त की वेदार्थ पद्धति, मनुस्मषति के सच्चे स्वरूप का परिचय और इतिहास विषयक बहुमूल्य जानकारियें से मालामाल किया। उन्होंने गुरुकुलीय शिक्षा प्रणाली को भी पुनर्जीवित किया जिसके अनुसार आर्यसमाज ने सैकड़ों गुरुकुल व दयानन्द ऐंग्लोवैदिक स्कूल खोले जो आज भी देश को वेदों व वैदिक साहित्य सहित आधुनिक शिक्षा देकर नाना विषयों के विद्वान प्रदान कर रहे हैं। स्वामी रामदेव जी ने योग और स्वदेशी वस्तुओं के निर्माण व प्रचार के क्षेत्र में बहुमूल्य योगदान दिया है। आगे भी उनसे ऐसी ही उम्मीदें हैं। इससे पूर्व भी महर्षि दयानन्द के अनेक शिष्यों ने शिक्षा, पत्रकारिता, इतिहास, वैदिक साहित्य के अनुसंधान व उनके हिन्दी में भाष्य आदि के क्षेत्र में बहुमूल्य योगदान किया। शहीद रामप्रसाद बिस्मिल, क्रान्ति के अग्रदूत पं. श्यामजी कष्ण वर्म्मा, लाला लाजपत राय, भाई परमानन्द, स्वामी श्रद्धानन्द, पं. गुरुदत्त विद्यार्थी, महात्मा हंसराज जी व शहीद भगत सिंह जी का पूरा परिवार उन्हीं की देन थे। उनका देश की उन्नति में सर्वाधिक व अविस्मरणीय योगदान है। उनका सबसे बड़ा योगदान ईश्वर, जीवात्मा व प्रकषति के सत्य स्वरूप से परिचय कराकर ईश्वर की सरलतम स्तुति–प्रार्थना–उपासना की सत्य पद्धति को प्रदान करना था जिसमें संसार के मुनष्यों की उन्नति अर्थात् अभ्युदय व मोक्ष की प्राप्ति निहित है। इसके समान अन्य कोई उपासना पद्धति ऐसी नहीं है जिससे ईश्वर का साक्षात्कार किया जा सके। एक साधारण व अपढ़ व्यक्ति भी यदि इस पद्धति के अनुसार तप व पुरुषार्थ करे तो ईश्वर का ज्ञान प्राप्त करने के साथ ईश्वर का साक्षात्कार कर जीवन को शिखर पर ले जा सकता है। उनके सभी योगदानों के लिए हम उनको अपने श्रद्धासुमन अर्पित करते हैं। हम आशा करते हैं कि आने वाले समय में संसार पक्षपात रहित होकर उनके सत्य सिद्धान्तों का अध्ययन कर उसे अपनायेगा जिस प्रकार कि उसने विज्ञान को अपनाया है।

# మూడు కథలు - ఒక నీతి

-ఎం.వి.ఆర్. శాస్త్రి

## హైందవం మతం కాదు ధర్మం - అది ఒక జీవన విధానం

**నిజం**

**ఆ ధర్మాన్ని అన్ని మతాల వారూ అంగీకరించినప్పుడు సమస్య లేదు. ఆదిమూలమైన సనాతన ధర్మానికి అందరూ కట్టుబడ్డంత కాలం శైవం, వైష్ణవం వంటి స్వదేశీయ మతాలు, వాటి మధ్య విభేదాలు, విరోధాలు ఎన్ని ఉన్నా జనజీవనం క్షేమంగానే ఉండింది**

యుగయుగాలుగా మానవాళికి వెలుగు చూపిన సనాతన ధర్మాన్ని ససేమిరా గుర్తించక, పీసమెత్తు విలువ ఇవ్వక, దాన్ని కూకటివేళ్లతో పెకలించి, తాము ఏకైక సత్యమని నమ్మే తమ మతాన్ని దాని స్థానంలో ప్రతిష్ఠించాలని తహతహలాడే విదేశీయ మతాలు వచ్చి పడ్డాక పరిస్థితి మారింది. అన్ని మతాలకు శిరోధార్యం అని అప్పటిదాకా అనుకుంటున్న ధర్మాన్ని, అన్యమతాల దాడుల బారి నుంచి కాపాడుకోవటం ఎలా అని ఆలోచించాల్సిన అగత్యం వచ్చింది. ఈ ధర్మం మీద విశ్వాసం ఉన్న సకల మతాలు, సమస్త వర్గాలు ఏకమై, ముంచుకొస్తున్న ముప్పును ఎదుర్కోవడానికి విశాలదృష్టితో సర్వసన్నద్ధం కావలసిన సమయం ఆసన్నమైంది. ఉన్న బలాన్ని నిలుపుకోవటానికి, వైరిబలం పెరగకుండా చూడటానికి, ప్రాణాంతక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడటానికి కొంగొత్త ఉపాయాలను కనుక్కోవలసిన తరుణం వచ్చింది. దురదృష్టమేమిటంటే సరిగ్గా ఆ ప్రాప్తకాల జ్ఞతే హిందూ సమాజానికి ఆది నుంచీ కొరవడింది. దేశకాల పరిస్థితులనుబట్టి పద్ధతులను మార్చుకోకుండా తాబట్టిన కుందేటికి మూడే కాళ్లని మూర్ఖంగా మొరాయించినందుకు శతాబ్దాల చరిత్రలో అడుగడుగునా భయానక మూల్యమే చెల్లించవలసి వచ్చింది.

ఉదాహరణకు కాశ్మీర్ కథనే చూడండి. కాశ్మీరాన్ని ఏలిన చిట్టచివరి హిందూ రాజు సింహదేవుడు. అతగాడి ఏలుబడిలో ఇద్దరు పరదేశులు వచ్చి ఆశ్రయం కోరారు. దుంప నాశనాన్ని కోరి కొని తెచ్చుకుంటున్న సంగతి ఎరుగక వెర్రి రాజు సరే అన్నాడు. ఇద్దరికీ చెరో జాగీరు పంచాడు. తన కొలువులో మంచి స్థానం ఇచ్చాడు.

వారిలో ఒకడు బౌద్ధుడు. పేరు



రించన. లద్దాఖ్ నుంచి వచ్చాడు. అక్కడి ప్రభువు ఇతడికి స్వయానా పినతండ్రి. వారసత్వ వివాదంలో ఇద్దరికీ చెడింది. ప్రాణం దక్కించుకోవటానికి రించన కాశ్మీర్‌కి పారిపోయి వచ్చాడు. రెండో పరదేశి పేరు షామిర్. టర్కీలో ముస్లిం సర్దారు. ఇద్దరికీ నుంచి జత కలిసింది.

1322 సంవత్సరంలో చెంగిజ్‌ఖాన్ వారసుడు డల్‌చూఖాన్ 70 వేల అశ్విక దళంతో కాశ్మీర్ మీద దాడి చేశాడు. అడ్డగోలుగా దోచుకుని, వేల మందిని ఊచకోత కోసి, యాభైవేల బ్రాహ్మణులను బానిసలుగా పట్టుకుపోయాడు. దేవసార్ కనుమదాటుతుండగా ముంచుచరియ కూలి బానిసలు, సైనికులు మొత్తం అందరూ చచ్చిపోయారు.

డల్‌చూ దెబ్బను తట్టుకోలేక మహారాజు సింహదేవుడు రాజ్యం వదిలి పారిపోయాడు. రాజ్యం అరాజకం కాకుండా అతడి సేనాపతి రామచంద్ర తనను తాను ప్రభువుగా ప్రకటించుకున్నాడు. పరిస్థితి చక్కదిద్దేందుకు అతడు తంటాలు పడుతుండగా అతడి వెన్నంటి ఉన్నట్టే ఉండి, అక్షరాలా వెన్నుపోటు పొడిచి రాజ్యం గుంజుకున్నాడు రించన. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రాకుండా, తాను చంపిన రామచంద్రుడి కుమార్తె కోటరాణిని పెళ్లి చేసుకున్నాడు. వేరే దారి కానక ఆమె పరిస్థితికి తలవంచింది. అయితే హిందూ మతం స్వీకరించాలని అతడికి షరతు పెట్టింది. తన ఆధిపత్యాన్ని జనం అంగీకరించాలంటే వారి మతాన్నే తానూ స్వీకరించటం ఉత్తమమనిరించిన కూడా తలిచాడు. అప్పట్లో కాశ్మీర్‌లో అత్యధిక సంఖ్యాకులు అనుసరించేది శైవమతాన్ని. తననూ అందులోకి తీసుకోమని శైవుల ప్రధాన గురువైన దేవస్వామిని కొత్త రాజు అడిగాడు. అసలే రోజులు బాగా లేవు. మంగోలు ముష్కరుడు వచ్చి నానా ఆగంచేసి, చెట్టుకొకరు పుట్టకొకరుగా జనాన్ని ప్రాణభయంతో పరుగులెత్తించి ఎంతో కాలంకాలేదు. అప్పటికే గజనీ మహమ్మదు పలుమార్లు దండెత్తివచ్చి, సోమనాథ్ దేవాలయాన్ని ధ్వంసం చేసి, హిందువులను లక్షల సంఖ్యలో ఊచకోత కోసి వెళ్లాడు. అతడి తరువాత విరుచుకుపడ్డ మహమ్మద్ ఘోరీ ఎన్నెన్ని ఘోరాలకు పాల్పడి, ఎన్ని లక్షల మందిని మెడ మీద కత్తిపెట్టి బలవంతంగా మతం మార్పించిందీ, ప్రసిద్ధ హిందూ దేవాలయాలు ఎన్నింటిని నేలకూల్చిందీ

కథలు కథలుగా ఆబాల గోపాలం చెప్పుకుంటూనే ఉన్నారు. మిగతా దేశమంతా ఇస్లామిక్ దండయాత్రలతో అతలాకుతలమై, ముస్లిం మతోన్మాదం బారినపడి హిందువులు భయానక క్షోభ పడుతున్న సమయమది. అదే దౌర్భాగ్యం కాశ్మీర రాజ్యానికీ పట్టకూడదనుకుంటే రాజ్యాన్నేలేవాడు హిందువై ఉండటం అన్నికంటే ముఖ్యం. వాడి గుణగణాలు, యోగ్యతలు ఏమిటన్నవి తరచి చూడటం దండుగ. అందునా గద్దె నెక్కిన రించనను ఇస్లాం మతంలోకి ఆకర్షించాలని అతని సావాసగాడు షామిర్ నానా ప్రయ త్నాలు చేస్తున్నాడు. అలాంటి పరిస్థితుల్లో తనకు తానుగా హిందూ మతం స్వీకరించ డానికి ముందుకొచ్చిన కొత్త రాజు కోరికను మన్నించడమే హిందూ ధర్మానికి శ్రేయస్కరం. అదే హిందువులకు క్షేమం.

కాని అంత దూరం ఆలోచించే వివేకం అప్పటి మత పెద్దలకు లేకపోయింది. నువ్వు బౌద్ధుడివి కాబట్టి శైవాచారంలో నీకు ప్రవేశం లేదు - అని దేవస్వామి కరాఖండిగా తిరస్కరించాడు. శైవం కాకపోతే మరే మతాన్ని స్వీకరించాలి? జనం మన్నన ఎలా పొందాలి - అని రించన మథనపడుతూంటే స్నేహితుడు షామిర్ ఒక ఉపాయం చెప్పాడు.

"ఒక పని చేద్దాం. నిర్ణయం విధికి వదిలేద్దాం. రేపు పొద్దున్న నువ్వు లేచాక మొదట ఎదుటపడే మనిషిది ఏ మతమైతే అ మతాన్ని నువ్వు స్వీకరిస్తే సరి" అన్నాడు. రాజు సరే అన్నాడు. షామిర్ ముందుగా ఏర్పాటు చేసి పెట్టిన ప్రకారం బుల్‌బుల్‌షా అనే ముస్లిం ఫకీరు మర్నాడు లేవగానే రాజు కంటపడ్డాడు. మోసాన్ని పోల్చుకోలేని రాజు అదే దైవనిర్ణయమనుకుని ఇస్లాం మతం పుచ్చుకున్నాడు. షా సుద్రుద్దీన్‌గా పేరు మార్చుకున్నాడు.

అలా మొదలైంది కాశ్మీర్‌లో ముస్లిం పాలన. తరవాత ఏమైందో వివరించక్కర్లేదు. ప్రఖ్యాత మార్తాండ దేవాలయం సహా ఎన్నెన్నో గుడులు నేలమట్టమయ్యాయి. కాశ్మీర్ మొత్తం ముస్లిం మయమైంది. హిందువులు కట్టుబట్టలతో లోయ విడిచి కాందిశీకుల్లా పరాయి పంచన తలదాచు కోవలసి వచ్చింది. మీ మతంలో కలవనివ్వండని కోరి వచ్చిన ప్రభువును చాదస్తాలతో తిరస్కరించి, వినాశనాన్ని చేతులారా కొన్ని తెచ్చుకున్న మత మౌఢ్యానికి ఫలితమిది.

ఇంచుమించుగా అలాంటి సందర్భమే రెండు శతాబ్దాల తరవాత కళింగ రాజ్యంలో వచ్చింది.

ఈసారి కథానాయకుడు పరదేశి కాదు. మనవాడే. జన్మత: హిందువే. అందునా ఆచారమెరిగిన బ్రహ్మణుడు. పేరు రాజీవ్ లోచన్ రాయ్. కళింగ - ఉత్కళ రాజ్యానికి చివరి చక్రవర్తి అయిన గజపతి ముకుంద దేవుడికి ముఖ్య సేనాని. వంగ దేశంలో మొగల్ గవర్నరుగా ఉన్న సుల్తాన్ సులేమాన్ కర్రాని గజపతి రాజ్యం మీదికి పలుమార్లు దండెత్తాడు. రాజీవ్ లోచన్ పరాక్రమం వల్ల ప్రతిసారీ విఫలమయ్యాడు. అతడిని బుట్టలో వేసుకుంటే కానీ లాభం ఉండదని గ్రహించాడు. ఏదో నెపం మీద అతగాడిని తన రాజప్రాసాదానికి ఆహ్వా నించాడు. మహా సౌందర్యవతి అయిన తన కుమార్తె అతడి కళ్ల పడేట్లు చేశాడు. ఇద్దరి మధ్య పరిచయం పెంచాడు.

అనుకున్నట్టే అయింది. కుర్రవాడు ప్రేమ వలలో పడ్డాడు. మీ అమ్మాయిని పెళ్లి చేసుకుంటానన్నాడు. అంతకంటే కావల సిందేముందన్నాడు పిల్ల తండ్రి. ఇద్దరి మతాలు వేరు కదా; నువ్వు మా మతంలోకి వస్తావా అని అడిగాడు. అలా ఎందుకు? మీ అమ్మాయినే మా మతంలోకి తీసుకుంటాం అని పట్టుబట్టాడు అబ్బాయి. అతడు తమకు అల్లుడవటమే అన్నింటికంటే ముఖ్యం కాబట్టి దానికీ సరే అన్నాడు కర్రాని. మా రాజుగారిని అడిగి చూస్తా అన్నాడు సేనాని. తన కుడిభుజం అనుకున్నవాడు తురకల్లో చేరితే తన పని ఖాళీ కనుక ఎలాగైనా దాన్ని అడ్డం కొట్టాలని గజపతిదేవుడు డిసైడ్ అయ్యాడు. పెళ్లి ప్రతిపాదన ఆలకించగానే, 'అదెలా కుదురుతుంది? తురక స్త్రీని స్వీకరించటానికి హిందూ ధర్మం ఒప్పుకోదు. అలాంటి మత మార్పిడి చెల్లదు' - అని తెగేసి చెప్పాడు.

రాజు మాటకన్నా జవరాలి వలపు సేనాపతి మీద ఎక్కువ పనిచేసింది. వేరే దారిలేక తానే మతం మారి 'కాలాపహాడ్' అని పేరు పెట్టుకున్నాడు. నికా అయ్యాక మెల్లిగా వలపు కైపు దిగి, మనసు మళ్లీ స్వధర్మం వైపు గుంజింది. పశ్చాత్తాపం కలిగింది. మళ్లీ హిందూ మతంలోకి కావాలనిపించింది. ప్రాయశ్చిత్తం చేసి నన్ను తిరిగి కులంలో కలుపుకోవలసింది; మీరు ఏమి చేయమంటే అది చేస్తాను... అని పూరీ వెళ్లి జగన్నాథాలయం అర్చకస్వాములను అడిగాడు.

నింపాదిగా ఆలోచిస్తే అది సనాతన ధర్మానికి శుభ పరిణామం. మొగలాయీ మహా సైన్యాన్ని ముప్పుతిప్పలు పెట్టి కొండలా ఢీకొన్నవాడు అదే ముష్కర మూకల శిబిరంలో చేరిపోయాక ఆధార్మిక శక్తులకు బలం ఎంత పెరుగుతుందో, అది ఎలాంటి దుష్పరిణా మాలకు దారితీస్తుందో ఊహిస్తేనే భయం వేస్తుంది. మతం మార్చుకుని 'కత్రీరకొండ'గా పేరు పడ్డవాడు మళ్లీ తమలోకి వచ్చి చేరి తమకు అండగా ఉంటానంటే హిందూ పక్షం సంతోషించి, అవశ్యం అందుకు వల్లె అనవలసింది.

కాని - షరా మామూలే. తురకల్లో కలిసి, సున్తీ చేయినిచుకుని, గోమాంసం కూడా తిన్న భ్రష్టుడివి; నిన్ను మళ్లీ ఆర్షధర్మంలోకి రానివ్వడం ససేమిరా కుదరదు. శాస్త్రం అందుకు అంగీకరించదు - అని నిష్ఠాగరి ష్ఠులైన శ్రోత్రియులు తేల్చి చెప్పారు.

రాజీవ లోచనుడి కళ్లు ఎర్రబడ్డాయి. అవమానభారంతో తల తిరిగింది. జన్మ సంస్కారం నశించింది. తామసం ప్రకోపిం చింది. విగ్రహారాధనలు, కాఫిర్ల చాదస్తాల గురించి తాను చేరిన కొత్త మతం చెప్పేదే నిజమనిపించింది. అతడిలో రాక్షసుడు నిద్ర లేచాడు. 'కాలాపహాడ్' ధాటికి గజపతి రాజ్యం కుప్పకూలింది. 1568లో అతడి భీకర దాడులకు ఒడిస్సా ధ్వంసమైంది. కోణార్క్, పూరీ, కటక్, సంబల్‌పూర్ వగైరా ప్రాంతాల్లోని జగద్విఖ్యాత దేవాలయాలు నేలమటమయ్యాయి.

తురకల్లో చేరి అచారభ్రష్టుడైన వాడిని మళ్లీ స్వధర్మంలోకి అనుమతించవచ్చా అన్నది వేదాల్లో, ధర్మశాస్త్రాల్లో ఎక్కడా రాసిపెట్టి ఉండకపోవచ్చు. కాని పూర్వ శాస్త్ర గ్రంథాల్లో అనుమతించలేదు కాబట్టి అరు నూరయినా దాన్ని

అనుమతించచనేకూడదని మొండిగా వాదులాడటం అవివేకం. ధర్మశాస్త్రాలను, ఆచారకాండను పై నుంచి కిందికి, కింది నుంచి పైకి గడగడ ఒప్పజెప్పగలిగినంత మాత్రాన ప్రయోజనం లేదు. ధర్మాధర్మాలు నిర్ణయించాల్సిన వారికి ధర్మశాస్త్రం క్షుణ్ణంగా తెలిస్తే సరిపోదు. ధర్మసూక్ష్మాలు తెలియాలి. ఆవద్ధర్మాలూ ఎరగాలి. అన్నింటికి మించి ప్రపంచ జ్ఞానం పుష్కలంగా ఉండాలి. పూరీ పండితులకు అవి లోపించటవేు కళింగ దేశానికి ప్రళయ కారణమైంది.

ఆ లక్షణాలు సమృద్ధిగా ఉన్నాయి కాబట్టే అదే రకమైన మీమానం ఎదురైనప్పుడు విద్యారణ్యస్వామి అద్భుత ధర్మ నిర్ణయం చేశాడు. ఆయన చూపిన చొరవ చరితార్థమైన విజయనగర మహాసామ్రాజ్యాన్ని నిర్మించింది. మహమ్మదీయ పెనుతుఫానును దక్షిణా పథంలో అది రెండు శతాబ్దిలకు పైగా నిలువరించింది.

అదీ పూరీ వారి నిర్వాకం తరవాత కాదు. దానికి రెండు శతాబ్దాల ముందు.

1309లో మాలిక్ కాఫర్ భారీ బలగాలతో దండెత్తి ఓరుగల్లును కూల్చాక, ద్వారసముద్రంలో హోయసాల రాజ్యం అంతరించి, దేవగిరి రాజునూ చర్మం ఒలిపించి, దక్షిణ భారతమూ చుక్కానిలేని పడవలా కాల వైపరీత్యంలో కొట్టుకు పోనున్నదని దాక్షిణాత్యులు తల్లడిల్లు తున్న తరుణంలో ఆపద్బాంధవుడిలా ఆదుకున్న వాడు విద్యారణ్య స్వామి.

మాధవ విద్యారణ్యస్వామి ఉద్దండ పండితుడు. వేద వేదాంగవేత్త. మహా తపస్వి. శృంగేరి పీఠాన్ని అధిష్ఠించిన మహాస్వామి. బహుగ్రంథకర్త. గొప్ప ధర్మవేత్త. ఆయన హిందూ మతోద్ధరణకు జీవితాన్ని అంకితం చేశాడు. హిందూ మహాసామ్రాజ్యాన్ని నర్మిస్తేగానీ తన ఆశయం సిద్ధించదని గ్రహించాడు. తన లక్ష్యసాధనకు ఉపకరించ గల వారికోసం ఆయన వెదుకుతుండగా దైవికంగా హక్క, బుక్కలు తారసపడ్డారు.

వారు అన్నదమ్ములు. ఓరుగల్లు పతనానంతరం ఆనెగొందికి వలసపోయి అక్కడి కొలువులో చేరారు. ఆనెగొంది రాజును హతమార్చిన తుగ్లక్ సేనలు బందీలుగా ఢిల్లీకి తీసుకుపోయి, బలవంతంగా మతం మార్పించిన వారిలో వీరు కూడా ఉన్నారు. తిరుగుబాట్లను అణచడానికి వేరే దారిలేక, నమ్మకస్తులుగా కనిపించిన ఈ అన్నదమ్ములను తన ప్రతినిధులుగా అనెగొందికి తుగ్లక్ తిరిగి పంపించాడు.

మామూలుగా అయితే తమను నమ్మి, సామంత హోదా ఇచ్చి ఒక మోస్తరు రాజ్యాధికారం కట్టబెట్టిన తుగ్లక్ ప్రభువుకు సోదరద్వయం కృతజ్ఞులై ఉండాలి. కొత్తగా పుచ్చుకున్న మతం ప్రకారం నడిచి, కాఫిర్లను హింసించి, బలవంతంగా మతం మార్పించి, ప్రభువుల వారికి అమందానందం కలిగించి ఉండాలి. కాని హక్క, బుక్కలు తమకు పట్టిన ధర్మ భ్రష్టత్వానికి కుమిలిపోతూ, ఏనాటికైనా స్వధర్మానికి తిరిగి రావాలని తహతహలాడారు. వారు కోరుకున్న అవకాశం విద్యారణ్యుల రూపంలో వచ్చింది.

తాను ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న క్షాత్రశక్తి హక్క, బుక్కల్లో స్వామికి కనిపించింది. వాళ్లు తురకల్లో కలిశారు కదా, జంధ్యాలు తెంపేశారు కదా, సున్తీ కూడా అయి నమాజ్‌లు చేసినవారు కదా, అలాంటి వారిని వెనక్కి తీసుకోవడానికి సనాతన ధర్మం సమ్మతిస్తుందా అని ఆయన డీలా పడలేదు. అనంతర సతాబ్దాల్లో పూరీ పండితుల్లా సంకుచితత్వం చూపలేదు.

"వారిని ఇస్లాం మతంలో నుండి హిందూ మతంలోకి మరల చేర్చుకుంటే కాని అనుకున్నది సాధ్యం కాదు. శాస్త్రాల్లో అట్టి ప్రాయశ్చిత్తపూర్వక సంస్కారాలు ప్రత్యేకించి చెప్పబడలేదు. తమ గురువులు శృంగేరీ పీఠాధిపతులైన శ్రీవిద్యాతీర్థుల వారికి విద్యారణ్యులు తన ఆవేదన విన్నవించుకొని ఆ సోదరులకు హిందూమతంలో పునఃప్రవేశార్హతను కల్పించగోరుకొనెను. విశాల హృదయులైన శ్రీవిద్యాతీర్థుల నుండి ఆమోదము పొంది... ఒక సుముహూర్తమున హక్క బుక్కలను తుంగభద్రా నదిలో మంత్ర పూరితముగా స్నానములు చేయించి, విధ్యుక్తముగా ప్రాయశ్చిత్తము జరిపించిరి. హక్క బుక్కల హరిహరరాయ, బుక్కరా యలైరి."

(శ్రీ మాధవ విద్యారణ్యస్వామి చరిత్ర, గడియారం రామకృష్ణ శర్మ, పే. 59)

అది మనకు తెలిసిన మొదటి 'శుద్ధి'

# .ఒక శత్రువు పెరుగుతున్నాడు

**"హిందూ మతానికి దూరమైన వాళ్ల గురించి చెప్పండి స్వామీ! వారిని వెనక్కి తీసుకోవాలని మీ అభిప్రాయమా?" అని అడిగాడు స్వామి వివేకానందను 1899 ఏప్రిల్‌లో "ప్రబుద్ధ భారత" పత్రిక ప్రతినిధి.**

**"కచ్చితంగా! వారిని వెనక్కి తీసుకోవచ్చు. తీసుకుని తీరాలి కూడా" అని కాసేపు ఆలోచించి 'లేకపోతే మన సంఖ్య తగ్గిపోతుంది. మహమ్మదీయ చరిత్రకారులందరికీ పాతవాడైన ఫెరిస్టా చెప్పిన దాని ప్రకారం మహమ్మదీయులు వచ్చే నాటికి దేశంలో అరవైకోట్ల హిందువులుండేవారు. ఇప్పుడు మనం సుమారు ఇరవైకోట్ల మందిమి. హిందూ సమాజం నుంచి ఒకడు బయటికి వెళుతున్నాడంటే మనకు ఒకడు తగ్గడమే కాదు. ఒక శత్రువు పెరుగుతున్నాడు.**

*పైగా ఇస్లాంలో క్రైస్తవంలో వెళ్లినవారు కత్తి భయానికి చేరినవారు. వారి వంశీకులే ఇప్పటివాళ్లు. వారిని తక్కువగా చూడటం అన్యాయం" అన్నాడు స్వామి.*

*"మరి పుట్టుక నుంచీ విజాతీయులైన వారి సంగతో ?"*

*"ఒకప్పుడు వారూ హిందువులే. సామూహికంగా మతం మార్చబడ్డవాళ్లే. అదే ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది"*

*ప్రాయశ్చిత్తాల గురించి వివేకానంద ఇల్లా అన్నాడు :*

*"ఇష్టపడి వేరే మతంలోకి వెళ్లినవారు స్వధర్మానికి తిరిగి వస్తామంటే ప్రాయశ్చిత్త కర్మకాండ చేయడం అవసరమే. కాని కాశ్మీర్, నేపాల్‌ల్లో రాజ్యం మొత్తం అన్య మతస్థుల కైవసం కావడం మూలంగా మనకు దూరమైన వారికి ప్రాయశ్చిత్తం విధించకూడదు. అలాగే జన్మతః విదేశీయులై ఇష్టపడి మనలో చేరగోరే వారికి కూడా ప్రాయశ్చిత్తంతో పనిలేదు".*

*"మతంలోకి తిరిగి వచ్చేవారు ఏ కులానికి చెందుతారు స్వామీ ! వారికంటూ కులం ఉండాలి. లేకపోతే హైందవ బృహత్ వ్యవస్థలో వారెప్పటికీ కలిసిపోలేరుకదా ?"*

*"మన నుంచి వెళ్లిపోవడానికి ముందు వారిది ఏ కులమో, ఆ కులాన్ని తిరిగి వచ్చాక వారు పొందుతారు. కొత్తగా చేరేవారికంటూ వేరే ఒక కులం ఉండాలి. వైష్ణవ మతంలో ఈ పని ఇప్పటికే*

జరిగింది. వివిధ కులాల నుంచి, వేరే జాతుల నుంచి వైష్ణవంలో చేరినవారు ఆ పతాకం కింద కూడి, తామే ఒక కొత్త కులంగా ఏర్పడ్డారు. అది ఎంతో గౌరవపాత్రమైంది కూడా. రామానుజుల నుంచి వంగ దేశంలో చైతన్య వరకూ గొప్ప వైష్ణవాచార్యులందరూ అలాగే చేశారు"

"మరి పేర్ల నంగతేమిటి ? విజాతీయులకు, అన్య మతాలలోకి వెళ్లినవాళ్లకు హిందు మతంలోకి వచ్చాక కొత్త పేర్లు పెట్టాలి కదా ? కులనంబంధమైన పేర్లు వారు పెట్టుకోవచ్చా ?"

"తప్పకుండా. పేరులోనే చాలా ఉంది"

[*The Complete Works of Swami Vivekananda,* Vol.V.pp.233-234]

20వ శతాబ్దం ఇంకా అడుగుపెట్టక ముందు... జనాభా లెక్కలూ, హిందువుల సంఖ్యాక్షీణత తబిసీళ్లపై యు.ఎన్.ముఖర్జీ సుప్రసిద్ధ పుస్తకం రాయక పూర్వమే నవయుగ వైతాళికుడు వివేకానంద స్వామి ఆవిష్కరించిన దృక్పథమిది. చిత్రమేమిటంటే - 20వ శతాబ్దం వెళ్లిపోయి పుష్కరం దాటాక... హిందూ దేశంలో హిందువులు వరసగా అనేక రాష్ట్రాల్లో మైనారిటీలు అయిపోతున్న దారుణ దృశ్యం కళ్లకు కట్టి... హిందూ జాతి మనుగడే ప్రశ్నార్థకమవుతున్న ఈ రోజుల్లో కూడా నాటి వివేకానంద పలుకులు వింటే ఎందరో హిందువులు ఉలికిపడతారు.

మనకు తెలిసిన వేల సంవత్సరాల చరిత్రలో ఎందరు విదేశీయులు తనపైకి దండెత్తి వచ్చి, ఎన్నెన్ని మతాలను, విశ్వాసాలను తనపై రుద్దాలని ఎంతగా చెలరేగినా, కాలక్రమంలో ఆయా విజాతీయులను వారి తెగలను మత విశ్వాసాలను తన నిరంతర జీవన స్రవంతిలో భారతదేశం కలిపేనుకోగలిగింది. చాలామందికి తెలియని చారిత్రక వాస్తవం ఏమంటే - యవనులు, హూణుల వంటి తొలి తరాల ముష్కరులు మాత్రమే కాదు. మహమ్మదీయ తొలి దండయాత్రలను కూడా ఆర్యావర్తం తట్టుకుని నిలబడింది. తన మతం మార్చజూసిన ముసల్మాన్లనే నెమ్మదిగా తన మతంలో కలిపేసుకుంది. ఆశ్చర్యంగా ఉందా ?

క్రీ.శ. 712లో పర్షియా పాలకుడి పనుపున మహమ్మద్‌బిన్ కాశిం హిందూ రాజ్యమైన సింధ్‌పైకి దండెత్తాడు. రాజధాని దేవల్ నగరంలోని పురుషులందరినీ నిశ్శేషంగా నరికేశాడు. మహిళలను చెరబట్టి బానిసలుగా మార్చాడు. అలోర్, నిరుణ్, ముల్తాన్, కిరాజ్ నగరాల మీదా విరుచుకుపడి దేవాలయాలను బౌద్ధారామాలను నాశనం చేసి, ఎదిరించిన వారినల్లా ఊచకోత కోసి, స్త్రీ బాల వృద్ధులను వేల సంఖ్యలో బలవంతంగా ఇస్లాం మతంలోకి మార్పించాడు. గుడులను పడగొట్టి వాటి శిథిలాల మీద మసీదులను కట్టించి, ఎక్కడికక్కడ ముస్లిం గవర్నర్లను నియమించి ముప్పాటలా నమాజ్ ఘోషతో దిక్కులు మారుమోగుతుండగా మూడేళ్ల తరవాత స్వదేశానికి తిరిగి వెళ్లాడు. తరువాత ఏమైంది?

"Not only the Arab power in Sind declined rapidly, but also most of the neo converts returned to their former faith. The people of India had returned to idolatry excepting those of Kassa, and the Musalmans had no place of security in which they could take refuge"

[*History of India As told by its own Historians, Elliot & Dowson,* Vol. 1p.120]

*సింధ్‌లో అరబ్ ప్రాభవం క్షీణించడమే గాక కొత్తగా మతం మారిన వారిలో అత్యధిక సంఖ్యాకులు తమ పూర్వ మతంలోకి తిరిగి వెళ్లారు. కస్సాలో మినహా భారతప్రజలు విగ్రహారాధనకు మరలిపోయారు. ముసల్మాన్లకు భద్రత కరవైంది... అని జుజ ఔరిజబిఖితిజీరి అనే ముస్లిం చరిత్రకారుడే స్వయంగా చూసి మరీ చెప్పాడు.*

After the recall of Muhammad Bin Qasim, the Muslims retained some foothold on the west bank of the river Indus, but they were in such small number that they gradually merged into Hindu population. In Mansura (the Muslim capital of Sind) they actually adopted Hinduism.

[*Islam,* **Sir Dension Ross, p.18]**

*మహ్మమ్మద్‌బిన్ కాశింను వెనక్కి పిలిపించాక, సింధునది పడమటి తీరాన ముస్లింలు కొన్ని కాలు నిలదొక్కుకో గలిగారు. కాని వారి సంఖ్య ఎంత చిన్నదంటే క్రమేణా వారు కూడా హిందూ* జనాభాలో చేరిపోయారు. సింధ్‌లో ముస్లిం రాజధాని అయిన మన్సురాలో వారు హిందూ మతాన్నే స్వీకరించారు- అని **Islam** గ్రంథంలో సర్ డెనిసియన్ రాస్ వెల్లడించాడు.

మహమ్మద్ బిన్ కాశిం దండయాత్ర తరవాత పన్నెండళ్లకు హాషీం ఖలీఫా అయ్యేనాటికి సింధ్‌లో మతం మారిన వారు దాదాపుగా అందరూ హిందూ మతంలోకి తిరిగి వెళ్లారు. క్రీ.శ. 1000 నాటికి సింధ్‌లో ముస్లింలుగా మిగిలి ఉన్నవారు చాలా తక్కువ - అని ఆ కాలపు ముస్లిం చరిత్రకారులు రాసి పెట్టారు.

సింధు దేశం నిన్న మొన్నటిదాకా ఆర్యావర్తంలో భాగం. 'హింద్' పదమే సింద్ నుంచి వచ్చిందని అంటారు. ఒకప్పుడు సనాతన హైందవ ధర్మానికి ఆలవాలమైన పుణ్యభూమి అది. అలాంటి చోట ఎన్నో వేల మందిని మెడ మీద కత్తిపెట్టి, బలవంతంగా మహ్మదీయ మతంలోకి మార్పించినా, క్రమేణా వారందరూ హైందవ ధర్మంలోకి తిరిగి రాగలిగారంటే - ఏమి అర్థమవుతుంది? దైర్జన్యంగా మతమార్పిడి జరిగిన వారిని తిరిగి స్వధర్మంలోకి తీనుకోగలిగిన ఔదార్యం, విశాల దృక్పథం పదమూడు వందల ఏళ్ల కిందట హిందూ సమాజానికి ఉన్నాయనే కదా ?

అదే ఔదార్యాన్ని అదే విధమైన విశాల దృక్పథాన్ని తరవాతి చేటు కాలంలో కూడా హిందువులు కనపరచి ఉంటే చరిత్ర గతి మరోలా ఉండేది. సింధ్‌పై కాశిం దండయాత్ర తరవాత దాదాపు మూడు శతాబ్దాలు మత వాతావరణం కొన్ని ప్రశాంతంగా ఉంది. క్రీ.శ. 1000 నుంచి గజనీ మహమ్మదు వరస దండయాత్రలతో మొదలు పెట్టి, ఘోరీ, ఖిల్జీల నుంచి తుగ్లక్‌లూ, మొగలాయీల వరకూ ఏడు శతాబ్దాల పాటు ఎన్నెన్ని ఘోరాలు జరిగాయో...

జంధ్యాల తెంపి, సున్తీలు చేసి, గోమాంసం నోట కుక్కి ఎన్ని లక్షల మందిని నిర్బంధంగా తురకలను చేశారో... తాము ఓడించిన రాజుల అంతః పురాల్లో, జనావాసాల్లో కంటపడిన ఆడవాళ్లనల్లా బానిసలను చేసి, బజారులో నిలబెట్టి కారు చవకగా విక్రయించి, బలవంతంగా మతం మార్పించి, వారి చేత విరివిగా పిల్లల్ని కనిపించి, తమ

......శేషము 18వ పేజీలో

# కుటుంబం సుఖంగా ఉండాలంటే

-చలవాది సోమయ్య

పెద్దన్న సోదరులకు తండ్రిలాంటివాడు :-

**తండ్రి చనిపోతే పెద్దన్న సోదరులకు తండ్రిలాంటివాడు :**

**జ్యేష్ఠభ్రాతా పితృసమోమృతే భర్తరి భారత,**
**కనిష్ఠాస్తం నమస్యేరన్ సర్వే ఛందాను వర్తినః**
**తమేవ చోప జీవేరన్ యథైవ పితరం తథా ॥** - భారతం. అను 105

భీష్ముడు యుధిష్ఠిరునితో అంటున్నాడు. ధర్మరాజా ! తండ్రి దివంగతుడైతే - చనిపోతే జ్యేష్ఠ సోదరుణ్ణే (పెద్దన్ననే) తండ్రిగా భావించాలి. తతిమ్మా సోదరులందరికి జీవనోపాధిని కల్పించి పోషించడం పెద్దన్న గారి విధ్యుక్త ధర్మం. చిన్న సోదరులంతా పెద్దన్నను తండ్రివలె గౌరవించి, ఆదరించి విధేయులై వారి ఆశ్రయంలోనే జీవించాలి.

స్త్రీ పతివ్రతగా పురుషుడు పత్నీ వ్రతుడుగా ఉండాలి :-

స్త్రీ పతివ్రతగా, పురుషుడు పత్నీవ్రతుడుగా ఉంటే ఆగృహం ఆనంద దాయక మౌతుంది.

ప్రపంచంలో ప్రతిప్రాణి సుఖశాంతులకోసం ప్రయత్నిస్తుంది. కాని పరమాత్మ సాక్షాత్కారం లేకుండ మానవుడు సుఖపడజాలడు. అయితే పరబ్రహ్మప్రాప్తికి మార్గ మేమిటి ? మహాయోగి యాజ్ఞవల్క్యుడు ఇలా మార్గం చూపిస్తున్నాడు.

**ఇజ్యాచార దమాహింసా దాన స్వాధ్యాయ కర్మణామ్ ।**
**అయం తు పరమోధర్మోయద్యేగే నాత్మ దర్శనమ్ ॥**
- యాజ్ఞవల్క్యస్మృతి

భగవత్సాక్షాత్కారానికి - యజ్ఞం, సదాచారం, దమం (మనస్సును వశపరచుకొనడం), దానం, స్వాధ్యాయం మొదలైన అనేక ఉపాయాలున్నా, యోగాభ్యాసం సర్వశ్రేష్ఠమైంది.

స్త్రీల పరమపద ప్రాప్తికి ఒకే ఒక సాధనం పతివ్రత యోగమే. యోగానికి పతివ్రత యోగానికి ఏమీ తేడాలేదు. యోగమంటే ఏమిటి' **"యోగశ్చిత్తవృత్తి నిరోధః ॥** -యో.ద.1-2.

చిత్తంలో బయలుదేరే చంచల వృత్తుల్ని విషయాల నుండి తప్పించి, పరమేశ్వరుని యందు స్థిరపరచడమే యోగమౌతుంది. అలాగే బహిర్ముఖములయిన ఇంద్రియాలను, చిత్త వృత్తులతో బాటు కుమార్గాల నుండి తొలగించి, తన పతిదేవునియందు స్థిరపచడమే స్త్రీలకున్న పతివ్రతయోగ మౌతుంది.

యోగికి ఏశక్తి లభిస్తుందో పతివ్రతకు ఆశక్తి లభిస్తుంది :-

అష్టాంగయోగం సిద్ధించిన పురుషునికి ఏశక్తి ప్రాప్తిస్తుందో అదేశక్తి పతివ్రత స్త్రీలకు కూడ సిద్ధిస్తుంది. దీనికి సంబంధించిన అనేక సన్నివేశాలు మనకు చరిత్రపుటల్లో కనబడతాయి. ఇచట రెండు ఉదాహరణలు చూద్దాం.

మహాభారత యుద్ధంలో భీష్ముడు పతనమయినాడు. ద్రోణుడు, కర్ణుడు, దుర్యోధనుని సోదరులంతా హతులైనారు. అపుడు దుర్యోధనుడు జీవితాశను వదలి తనతల్లి దర్శనానికై వెళతాడు. 'అమ్మా, మృత్యువు నుండి తప్పించుకొనే మార్గ మేమిటి?' అని తల్లిని ప్రశ్నిస్తాడు. ధర్మరాజు నీకు మృత్యువు నుండి తప్పించుకొనే మార్గం చెప్పగలడు కనుక ఆయన వద్దకు వెళ్లమన్నది. దుర్యోధనుడు అలాగే వెళ్లాడు 'సోదరా! సర్వాంగాలు నగ్నంగా చేసికొని నీ తల్లి దగ్గరకుపో, ఒకసారి ఆమె దృష్టినీ సర్వాంగాల మీద పడినట్లయితే నీ శరీరమంతా వజ్రం వలె దృఢంగా మారుతుంది. అప్పుడు నిన్నెవ్వరూ చంపలేరు' అని ధర్మరాజు సలహా యిచ్చాడు.

ధర్మరాజిచ్చిన ఉపదేశానుసారం దుర్యోధనుడు నగ్నంగా మాతృదర్శనార్థం పోవడానికి సిద్ధమయ్యాడు. పాండవులకు పరమహితైషి అయిన శ్రీకృష్ణునికి ఈ విషయం తెలిసి, తన పరిశ్రమ అంతా వృధా అవుతునిదని తలచి దుర్యోధనుణ్ణి సమీపించి, తల్లిని నగ్నంగా చూడడం సభ్యతకాదని చెప్పి, కనీసం లంగోటా అయినా కట్టుకొని పొమ్మని పంపించాడు. గాంధారి దుర్యోధనుణ్ణి ఇలా ప్రశ్నించింది. 'నాయనా, ధర్మరాజు ఎలా పొమ్మన్నాడో సరిగా అదేవిధంగా వచ్చావా? అన్నది. అవునమ్మా, ఆయన చెప్పినట్లుగానే వచ్చా' నన్నాడు. తన కండ్లకు కట్టుకున్న గంతను విప్పిచూచి, తన పతి వ్రతయోగం వలన జరిగిన విషయమంతా తెలిసికొని ఇట్లన్నది. మార్గేత్వయా సమ్మిళితో-ధునా కిం కృష్ణః కిమూచే వచనం వదస్వ ।

**యోగేన శక్తిః ప్రభవేన్నరాణామ్ పాతివ్రతేవాపి కుల్గానా నామ్ ॥**

బిడ్డా! మార్గమధ్యంలో నీకేమైనా శ్రీకృష్ణుడు కలిశాడా ? నీకు ఏమి చెప్పాడు? అన్నది. 'అమ్మా కండ్లకు గంతలు కట్టుకున్న నీకు ఈ విషయం ఎలా తెలిసింది. ఈశక్తి ఎలా వచ్చింది ? అని దుర్యోధనుడు ప్రశ్నించాడు. తల్లి జవాబు! యోగాభ్యాసం ద్వారా పురుషులకు ఏ శక్తి లభిస్తుందో, పతివ్రత యోగం వలన కులాంగనలకు - కులస్త్రీలను ఆశక్తి లభిస్తుంది' అన్నది.

మహాభారతంలో ఇంకొక కథ చూడండి.

కౌశికుడనే బ్రాహ్మణుడు వేదాధ్యాయి, తపస్వి మరియు ధర్మాత్ముడుగా ప్రసిద్ధి చెందాడు. ఒకరోజు ఆయన ఒక వృక్షం కూర్చొని వేదాధ్యయనం చేస్తుంగా పైనుండి కొంగ, రెట్ట ఆయన మీద వేసింది. తపస్వికి కోపం వచ్చి క్రోధపూరిత నేత్రాలతో దానివైపు చూడగానే, అది ప్రాణం విడిచి క్రింద పడింది. ఆపక్షి శవాన్ని చూచి పండితుని హృదయం ద్రవినిచి అతనికి చాలా పశ్చాత్తాపం కలిగింది. తప్త హృదయంతో గ్రామానికి భిక్షకైవెళ్లాడు. ఒక ఇంటికి వెళ్లి, 'మాతా! భిక్షాందేహి' అని అడిగాడు. లోపల నుండి గృహిణి 'మహాత్మా! ఆగండి ఇప్పుడే వస్తాను' అని జవాబిచ్చింది. కాని ఆమె ఆ సమయంలో వంట పాత్రలు శుభ్రపరస్తూ ఉంది. ఆపని పూర్తి కాగానే ఆమె భర్త ఆకలితో గృహానికి రాగాపతికి భోజనం వడ్డించినిది. పతిదేవుడు భోజనం చేస్తుండగా బ్రిహ్మణుడు గుర్తొచ్చాడు. అయ్యో ఆలస్యమయినది అని బాధతో లేచి భిక్షాన్నం తీసికొని ప్రాంగణం లోనికి వచ్చింది. ఆమెను చూడగానే బ్రాహ్మణుడు మండిపడి ఇట్లన్నాడు. 'నీ వ్యవహారం ఏమీ బాగాలేదు. ఇంత ఆలస్యమనుకుంటే ఆగుమని నన్నెందుకుంచావు? పతివ్రత అయిన ఆ స్త్రీ ఇలా జవాబిచ్చింది. ఓ

ద్విజవరా! క్షమించండి. నాకు అందరికంటె నాభర్తయే దేవుడు ఆయన అలసి, సొలసి ఆకలితో ఇంటికి వచ్చాడు. ఆయన సేవలో నిమగ్నమైనాను. పతిదేవుని వదలి నేను ఎలా రాగలను ? బ్రాహ్మణుడు కోపంతో ఇట్లన్నాడు. 'నీకు పతియే అందరి కంటే గొప్పవాడా? బ్రాహ్మణులు గొప్పవారుకారా? బ్రాహ్మణుల శక్తి నీకు తెలియదా? అగ్ని కీల తేజస్సంపన్నులు. వారనుకుంటే ఈసమస్త పృథివిని భస్మం చేయగలరు. ఈ జవాబును విని పతివ్రత ఇట్లన్నది' ఓ తపోధనీ! కోపడవద్దు, నీకోపదృష్టిపడగానే భస్మమై క్రిందపడి పోవడానికి నేనేమీ కొంగను కాను. నీవు ఈ విధంగా కోపాద్రిక్తుడవై నన్నేమీ చేయజాలవు. నేను బ్రాహ్మణులను (బ్రహ్మజ్ఞానులను) అవమానం చేయను గాని నాకు సమస్త దేవతల కంటె నాపతియే గొప్పదేవత

శుశ్రూషాయాః ఫలం పశ్య పత్యుః బ్రాహ్మణ యాదృశమ్ ।
బలా కాహి త్వయాదగ్ధా రోషాత్ తదితం మయా ॥ -భారతం అరణ్య

ఓ బ్రాహ్మణుడా ! పతిసేవ వలన కలిగెడి ఫలం నీవు ప్రత్యక్షంగా చూడు. నీవు కోపంతో చూడగానే కొంగ భస్మమై క్రిందపడిన విషయం నాకు పతివ్రత ధర్మం వలన తెలిసింది.

పురుషులకు అష్టాంగ యోగం ద్వారా ఎలాంటి ఫలితం లభిస్తుందో అలాంటి ఫలితమే స్త్రీలకు తమ పతివ్రత యోగం వలన లభిస్తుంది. అందువలననే ఆది ధర్మశాస్త్ర నిర్మాత మనుమహర్షి పతివ్రత ధర్మాన్ని ప్రశంసిస్తూ అన్న మాటలు చూడండి.

మనుస్మృతిలో పతివ్రత ప్రశంస :-

**నాస్తిస్త్రీణాం పృథగ్యజ్ఞోనవ్రతం నాప్యు పోషణమ్ ।**
**పతిం శుశ్రూయతే యేన తేన స్వర్గే మహీయతే ॥**

- మను. 5-155

స్త్రీలకు యజ్ఞాలు, వ్రతాలు, ఉపవాసాలు వేరుగా ఉండవలసిన పనిలేదు. కేవలం పతిసేవతోనే ఆమెకు మోక్షం లభిస్తుంది. మార్కండేయులు వారిలా అన్నారు.

**నైవ యజ్ఞ క్రియాః కాశ్చిన్న శ్రాద్ధం నోపవాసకమ్ ।**
**యాతు భర్తరి శుశ్రూషా తయా స్వర్గం జయత్యుత ॥** -భారత. అరణ్య 205-22

స్త్రీకి ఏయజ్ఞ కర్మలు, శ్రాద్ధాలు, ఉపవాసాలు అవసరం లేదు. పతి సేవావ్రతం వలన ఆమె స్వర్గలోకాన్ని జయించగలదు.

శ్రీరామచంద్రునితో కూడి సీతాదేవి అరణ్యానికి వెళ్లేందుకు సిద్ధమైనపుడు ఆమెతో కౌసల్యాదేవి అన్నమాటలు.

**స్త్రీణాం పవిత్రం పరమం పతిరేకో విశిష్యతే ॥**

- వా.రా.అయోధ్య 29-24

స్త్రీలకు పతియే పరమ పవిత్రుడు, సర్వశ్రేష్ఠుడని తలంచుము. రామచంద్రుడు వనవాసానికి పోతున్నాడు. ఆయన రాజ్య విహీనుడైనాడని అవమానించ వలదు. పతి ధనవంతుడైనా, ధనహీనుడైనా అతడు దేవతవలె పూజ్యుడు, మాన్యుడు. కౌసల్యకు ప్రత్యుత్తరమిస్తూ సీతాదేవి అన్నమాటలు.

**నా తన్త్రీ వాద్యతే వీణా నా చక్రో వర్తతే రథః ।**
**నా పతిః సుఖమేధేత యా స్యాదపి శతాత్మజా ॥**
**మితం దదాతి హి పితా మితం మాతా మితం సుతః**
**అమితస్య హిదాదారం భర్తారం కా న పూజయేత్ ॥**

వా.రా.అయో.29-29,30

తంత్రులు (తీగెలు) లేకుండా వీణ నుండి ధ్వనులు రావు. చక్రాలు లేకుండా రథం నడవదు. అదేవిధంగా వందమంది పుత్రులున్నా భర్త లేకుండా స్త్రీకి సుఖం లేదు. తల్లి, తండ్రి, పుత్రులు యిచ్చే సుఖం పరిమితం. అమితమైన సుఖాన్నిచ్చే భర్తను ఏస్త్రీ పూజించదు.

ఆర్యసమాజ ప్రవర్తకుడు, యోగీశ్వరుడు మహర్షి దయానంద స్వాముల వారు ప్రసంగిస్తూ ఒక మారు తన భక్తులతో అన్నమాటలు.

"మన దేశంలో గొప్పగొప్ప వారి ఆచార విచారాలు ఎంతగానో చెడిపోయినాయి. ఈదేశం సర్వనాశనం అయిపోయి ఉండేది. వాళ్ల జీవన నౌకలు సముద్రంలో ఎప్పుడో మునిగి పోయి ఉండేవి. కాని వీళ్ల స్త్రీల యొక్క పతివ్రత ధర్మమే వీరిని ఇంతవరకూ రక్షించుతూ వచ్చింది. గుణవతులైన ఆర్యమహిళలే తమ పతివ్రత ధర్మం ద్వారా వీరిని రక్షించ గలిగారు.

ఎవరిని పతివ్రత అనాలి :-

**సుస్వభావా సువచనా సువృత్తా సుఖదర్శనా ।**
**అనన్యచిత్తా సుముఖీ భర్తుః సాధర్మ చారిణీ ॥**

- భారతం. అను. 146-35

ఎవరి స్వభావం, మాటతీరు ఆచరణ ఉత్తమంగా ఉంటుందో, ఎవరిని చూడగానే పతికి సంతోషం కలుగుతుందో, తన భర్తను తప్ప పరపురుషుని యందు మనస్సుంచదో, భర్త ఎదుట ఎల్లప్పుడు ప్రసన్న వదనంతో ఉండగలదో ఆ స్త్రీ పతివ్రత ధర్మాన్ని ఆచరించునట్టిదిగా భావించాలి.

ఏస్త్రీ తన ఇంద్రియాలను వశంలో ఉంచుకొని, అనన్య ప్రేమతో, భక్తితో పతి ఆజ్ఞల్ని పాలిస్తుందో ఏమహిళ మనోవాక్కాయాలతో భర్త సేవకు మించి దేనియందూ కోరికలు పెట్టుకోదో, పతినే ఏకైక సహచరునిగా భావిస్తుందో - ఆమెకు పతివ్రత, సాధ్వి, సతి అని పేరు. పని లేకుండా ఇంటినుండి ఆమె బయటికి పోదు. అత్త మామల్ని తల్లి దండ్రులుగా భావించి వారికి ఆదర సత్కారాల ద్వారా సేవ చేస్తుంది. ఆడబిడ్డను తన చెల్లెలుగా, మరదిని సోదరునివలె భావిస్తుంది. భర్త నిద్రించిన తరువాత తాను నిద్రిస్తుంది. భర్తకంటె ముందుగా లేచి గృహకార్యాలు ప్రారంభిస్తుంది. భర్తకు భోజనం వడ్డించి తరువాత తాను భోజనం చేస్తుంది. ఇంటి పనులు అయిపోయిన తరువాత, సద్గ్రంథాలను చదువుతుంది. భర్తకు సంబంధించిన ఆత్మీయుల్ని ఆదరిస్తుంది. సంతానాన్ని పాలన పోషణ చేస్తూ వారిని ధార్మికులు, సర్వసుగుణ సంపన్నులయేట్లు ప్రయత్నిస్తుంది. పర పురుషుల వైపు చూడదు. చూడవలసిన సందర్భం వచ్చినపుడు వారిని తండ్రివలె, సోదరుని వలె, భావిస్తుంది. తీర్థాలు, తిరునాళ్లు అనే నెపంతో పురుషుల మధ్య నెట్టుకోవడం, త్రోసుకోవడంలో పాల్గొనక తన గృహమందే ఈశ్వరభక్తితో మెలగుతుంది.

భర్తతో తప్ప మరెవ్వరితో పనిపెట్టుకోదు. ఎవరు ఎన్ని ఆశలు చూపినా తన మనస్సును చలించనీయదు. పతివ్రతయైన స్త్రీ మర్యాదకు తగినట్లుగా తన శీలాన్ని కాపాడుకొంటూ, స్త్రీలకు భూషణమైన లజ్జను రక్షించే వస్త్రాలనే ధరిస్తుంది. ఎల్లప్పుడు ప్రసన్నంగా ఉంటుంది. ధైర్యంగా మెల్లగా, గంభీరంగా నడుస్తుంది. మ్రోతలు మ్రోగే ఆభూషణాల్ని ధరించదు. సౌభాగ్యవర్ధకంగా, సాధారణంగానే అలంకరించు కునిటుంది. బాహ్యా భరణాలతో తన శరీరాన్ని అలంకరించు కోవడం కంటె సద్గుణాలతో తనను అలంకరించుకోడానికి ఎక్కువగా ప్రయత్నిస్తుంది. సదాచారాలను పాటిస్తూ తన శీలాన్ని సదా రక్షించుకొంటూ సత్యాన్నే

మాట్లాడుతుంది. ఎవరితోను వైరం పెట్టుకోదు. కామ, క్రోధ లోభాదులకు లొంగిపోదు. సంతోషం, దయ, క్షమ, సహనం, త్యాగం మొదలైన ఉత్తమ గుణాల్ని తన జీవితంలో ఆచరించి చూపుతుంది. ఎవరి మనస్సును నొప్పించే పనులు చేయదు. తన కుటుంబీకులతోగాని, ఇరుగుపొరుగు వారితోగాని, గిల్లి జగడాలు పెట్టుకొని కష్టాలుకొని తెచ్చుకోదు. కులటలైన స్త్రీలతో (వ్యభిచారిణులతో) పొరపాటుగా కూడా సంబంధం పెట్టుకోదు. విఘ్నాలు వచ్చినా ఆపదలు సంభవించినా ధర్మమార్గాన్ని విడువదు. ఈ లక్షణాలన్నీ పతివ్రతలకు స్వభావ సిద్ధంగా ఉంటాయి.

ఈ సందర్భంగా "పురాణ కాలంలో స్త్రీ" అనే శీర్షిక క్రింద 'అభిసారిక' (మాసపత్రిక) జూలై 1973 లో యిచ్చిన విషయాన్ని ఇక్కడ ఉద్ధరిస్తాను. ఇందులో పతివ్రత స్త్రీ, కుటుంబంలో భర్త పట్ల, కుటుంబ సభ్యులపట్ల ఎలా మసలుకోవాలో ద్రౌపది సత్యభామకు ఉపదేశించిన విషయం ఉంది.

పాండవులందరికీ ద్రౌపది సమాన ఆస్తి అయిఉన్నా, ఆమె వాళ్ళందర్నీ తన అధికారంలో ఉంచుకొనేది. ఒక్కగానొక్క భర్త అయిన శ్రీకృష్ణునితో వేగలేక పోతున్న సత్యభామ, ద్రౌపది అయిదుగురు భర్తలను ఎలా అదుపులో పెట్టుకుంటుందా అని ఆశ్చర్యపోతుంది. ఆ రహస్యం తెలుసుకోవాలని ఆమె ద్రౌపదినే సూటిగా అడుగుతుంది.

"ద్రౌపదీ! నీభర్తలు గొప్ప బలవంతులు, మహావీరులు, వ్యక్తిత్వం తక్కువ ఉన్న వాళ్ళుకారు. అలాంటి వాళ్ళని నీవెలా ఆకర్షించుకున్నావ్? ఏమి వ్రతాలు చేశావు? ఏతవస్సు ఏతీర్థస్నానాలు, ఏమంత్రాలు, ఏఔషధాలు సేవించావ్? ఏమూలికలు వాడావు? ఏజపం చేశావ్? అదేదో నాకు చెబితే నేను కూడా ఆచరించి, శ్రీకృష్ణుణ్ణి నావశంలో పెట్టుకుంటాను" అని అడిగింది.

అప్పుడు ద్రౌపది ఇలా సమాధానం చెప్పింది. "సత్యభామా! ఏమిటాప్రశ్న? కులటలు, దురాచారిణులు అయిన స్త్రీలు చేసే వాటి గురించి నన్నడుగుతావా? ఇలాంటి ప్రశ్నలు అడగడం నీకు న్యాయమా? నీ భర్తకు నీయందుండే ప్రేమ గురించి నీకు సందేహం ఎందుకు కలగాలి? నీవు బుద్ధిమంతురాలివి. శ్రీకృష్ణుని పట్ట మహిషివి. ఇలాంటి ఆలోచనలు రావటం నీకు మంచిదేనా?"

"తన భార్య తనను వశపరచుకోవటం కోసం మంత్రాల్నీ, తంత్రాల్నీ, ఔషధాల్నీ ప్రయోగిస్తున్నదని తెలిస్తే ఇంటిలో దూరిన సర్పాన్ని చూసినట్లు ఆ భార్యను చూసి భయపడతాడు. అలాంటి వాడికి శాంతి ఉంటుందా ? శాంతిలేని వాడికి ఇంటిలో సుఖం లభిస్తుందా ?"

"వశీకరణ ఔషధాల గురించి అడుగుతున్నావ్. వశీకరణ ఔషధాలు కావవి, మారణాయుధాలు! వాటినిచ్చి భర్తను చేతులారా చంపుకున్న స్త్రీలు చాలా మంది ఉన్నారు. నీ భర్త శత్రువులు నీచేత నీ భర్తను చంపించడం కోసం వశీకరణ ఔషధాలని చెప్పి, నీకు అంటగడతారు. అవి నాలిక్కీ, చర్మానికీ తాకితే చాలు నీ భర్త చచ్చిపోతాడు. ఎందరో స్త్రీలు ఇలాగనే మందుపెట్టి భర్తకు జలోదరాన్నీ, కుష్ఠురోగాన్నీ, అకాలంలో వార్ధక్యాన్నీ, నపుంసకత్వాన్నీ, గుడ్డితనాన్నీ, మూగతనాన్నీ, చెవుడునూ తెచ్చి పెట్టారు. పాపాత్ముల్ని ఆశ్రయించి కొందరు స్త్రీలు పాపిష్ఠులై భర్తలను అనేక ఆపదలకు గురిచేశారు. కనుక పతివ్రత ఎప్పుడూ కూడా అలాంటి చెడ్డ పద్ధతుల్ని అనుసరించకూడదు. భర్త అభిమానాన్ని సంపాదించడానికి అంతకన్నా గొప్పవైన విధానాలున్నాయి. నేనేం చేస్తున్నానో చెబుతాను విను.

"నాకు కోపం లోదు. అహంకారం లేదు. దర్పం లేదు. పాండవుల్నీ, వారి ఇతర భార్యల్నీ సేవిస్తూ ఉంటాను. నా స్వేచ్ఛను అణచుకుంటాను. మనస్సును అదుపులో పెట్టుకుంటాను. స్వాభిమానం పెట్టుకోను. మావారి మనస్సుకు నచ్చినట్లుగా నడచుకుంటాను. ఎప్పుడూ వాళ్ళను నొప్పించే మాటలు పలకను. అసభ్యంగా నిలబడను. సిగ్గువిడిచి పెట్టి అంతటా దృష్టి పోనివ్వను. చెడు ప్రదేశాల్లో కూర్చోను. చెడ్డ పని చెయ్యను. అసభ్యంగా నడవను. సుందరుల్నీ, అలంకరించుకున్నవాడినీ, ధనికుణ్ణీ కన్నెత్తి చూడను. భర్తలకు, సేవకులకు అన్నం పెట్టకుండా నేను తినను. భర్తలు స్నానం చెయ్యకుండా నేను చెయ్యను. వారు కూర్చోకుండా నేను కూర్చోను. బయటి నుంచి వారు ఇంటికి వస్తుంటే ఎదురేగి నవ్వుతూ పలకరించి, కూర్చోబెట్టి, పానీయాలిచ్చి, సేద తీరుస్తాను. వంటగిన్నెలు నేనే స్వయంగా తోముతాను. వాళ్ళకు ఇష్టమైన ఆహారాన్ని వండిపెడతాను. ఇంద్రియాలను నావశంలో ఉంచుకుంటాను. ఆహార పదార్థములన్నీ నేనే సేకరించి ఉంచుకుంటాను. ఇంటిని నేనే ఊడ్చుకుంటాను. అలికి శుభ్రంగా పెట్టుకుంటాను. ఎవరినీ తిరస్కరించి మాట్లాడను. దుష్ట స్త్రీలకు దూరంగా ఉంటాను. ఏమాత్రం బద్ధకించను.

"మా వారు నన్ను వేళాకోళం చేస్తే తప్ప నవ్వను. మాటి మాటికి ఇంటి వాకిట్లో నిలబడను. మురికి ఉండే చోట ఉండను. ఒంటరిగా పూల తోటల్లోకి వెళ్ళను. విచారంగా కనబడను. వెకిలిగా నవ్వను. ఎక్కువగా కోప్పడను. నిజం చెబుతాను. వారులేని చోట్ల ఉండను. వారు పరదేశం వెళ్ళినట్లయితే పువ్వులు పెట్టుకోను. సుగంధ ద్రవ్యాలు వాడను. బ్రహ్మచర్యం పాటిస్తాను. వాళ్ళకిష్టమైనవే నేనూ తింటాను. త్రాగుతాను. వాళ్ళని సేవించేటప్పుడు అందమైన బట్టలూ, నగలూ ధరిస్తాను. కుటుంబ ధర్మాల విషయంలో మా అత్తగారు చెప్పినట్లు చేస్తాను. మా ఇంటి ఆచారాలను ఆ ఇంట ప్రవేశపెట్టను. మా అత్తగారిని తిట్టను. ఆమెకు అన్నమూ, పానమూ, వస్త్రా సకాలంలో సమకూరుస్తాను. ఇదే నా వశీకరణ మంత్రం ఇదే అన్నిటికన్నా గొప్ప ఉపాయమని నాకు తెలుసు. దుష్టస్త్రీలు ప్రయోగించే మందులూ మాకులూ నాకు తెలియవు." ఇలా ద్రౌపది, సత్యభామకు తాను కుటుంబ సభ్యులతో, భర్తలతో ఎలా మెలగుతుందో వివరించింది.

పతివ్రత ధర్మమహత్యాన్ని తెలిసికొని ప్రతి స్త్రీ ఈ వ్రతాన్ని పాలించడం ఉచితమౌతుంది. స్త్రీలకు ఇదే ముఖ్య కర్తవ్యం; ధర్మం అవుతుంది. ఈ పతివ్రత ధర్మం వల్లనే స్త్రీలకు ఈ లోకంలో సుఖం, పరలోకంలో సుఖశాంతులు, ఆనందం ప్రాప్తిస్తాయి. ఈ వ్యాసంలో వివరించిన విధంగా కుటుంబ సభ్యులందరూ తమ తమ విధుల్ని నిర్వర్తించుతూ పరస్పరం ప్రేమాభిమానాలతో వర్తించినపుడు ఆకుటుంబమంతా సుఖశాంతులతో వర్ధిల్లుతుంది.

## ఆర్య సమాజ్ న్యూ బోయిన్‌పల్లి సికింద్రాబాద్
(ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ అనుబంధ శాఖ)
ఆధ్వర్యంలో

### 141 వ ఆర్య సమాజ స్థాపన దినము మరియు
# గాయత్రి మహాయజ్ఞం
### ఏప్రిల్ 08-04-2016 శుక్రవారము రోజున

**ఉదయం 6.00 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు**

ఆర్య సమాజ్ న్యూ బోయిన్‌పల్లి సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 08-04-2016 శుక్రవారము రోజున ఉదయం 6.00 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు 141 వ ఆర్య సమాజ స్థాపన దివస్ సందర్భమున గాయత్రి మహాయజ్ఞము సమాజ మందిరములో నిర్వహించబడును కావున తామెల్లరు నిరంతరంగా 12 గం॥లు జరుగు ఈ మహా యజ్ఞములో తప్పక (ఎంత బిజీగా ఉన్న) పాల్గొని కనీసము 3 ఆహుతులైన ఇచ్చి ధన్యులు కాగలరని కోరుచున్నాము.

| ప్రెసిడెంట్ | ట్రెజరర్ | సెక్రెటరి |
|---|---|---|
| **వరుణ్ రాజ్** | **అంజిరెడ్డి** | **బృహస్పతి** |

ఆర్య సమాజ్ న్యూబోయిన్‌పల్లి సికింద్రాబాద్

## आर्यसमाज न्यू बोईनपल्ली, सिकन्दराबाद
(आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना'' से अनुबंधित)
के तत्वावधान में

### 141वा आर्य समाज स्थापना दिवस व
# गायत्री महा यज्ञ
### सभी को सादर आमंत्रण

141वे आर्य समाज स्थापना दिवस के अवसर पर दिनांक 08-04-2016 शुक्रवार के दिन प्रातः 6.00 बजे से सायं 6.00 बजे तक गायत्रि महा यज्ञ का आयोजन आर्य समाज न्यू बोईनपल्ली में किया जा रहा है । सभी से निवेदन है कि इस यज्ञ में अधिक से अधिक संख्या में भाग लेकर पुण्य के भाग्य बने । अपनी व्यस्तता के बावजूद कम से कम तीन-तीन आहुतिया देकर कार्यक्रम को सफल बनाए ।

| प्रधान | कोषाध्यक्ष | मंत्री |
|---|---|---|
| **वरुणराज** | **अन्जिरेड्डी** | **बृहस्पति** |

आर्यसमाज न्यू बोइनपल्ली, पेद्दातोकट्टा, सिकन्दराबाद, **सेल नं : 9652669732**

***.....14వ పేజీ తరువాయి***

సంతతిని ఎలా వృద్ధి చేసుకున్నారో... ఒప్పుకోని వారిని అడ్డంగా నరికి, మిగిలిన వారిని హడలగొట్టి తమ దారికి ఎలా తెచ్చుకున్నారో ఆ కాలపు మహమ్మదీయ ఆస్థాన చరిత్రకారులే కళ్లకు కట్టినట్టు సవిస్తరంగా వర్ణించారు. సంఖ్యలో, స్థాయిలో తేడాలే తప్ప అవన్నీ సింధ్‌లో కాశిం చేయించిన ఘాతుకాల వంటివే. అఘాయిత్యాలకు లోనైన వారిని సింధ్ హిందువులు తిరిగి అక్కున చేర్చుకున్నట్టే బలవంతపు మత మార్పిడులకు గురి అయిన వారిని అనంతర కాలపు వారూ తమలో తిరిగి కలుపుకొని ఉంటే దేశంలో హిందువుల సంఖ్య కాలక్రమాన ఇంతలా క్షీణించేది కాదు.

పెద్ద ఆపద వచ్చినప్పుడు పెద్ద మనసుతో ఆలోచించాల్సింది పోయి, మూర్ఖంగా, చాదస్తంగా వ్యవహరించి మతభ్రష్టులైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ కులంలో కలుపుకొనేది లేదని కుల పెద్దలు నిరాకరించటం వల్ల, మత పెద్దలూ వారికే వత్తాసునివ్వడం చేత ఒక వెయ్యి సంవత్సరాలకు పైగా హిందూ సమాజం తనకు తానే తీరని హాని చేసుకుంది. మతమౌఢ్యపు ఊబిలో కళ్లు తెరచుకునే దిగబడిపోయింది.

అన్య మతస్థులను హిందు మతంలోకి తిరిగి తీసుకోవడం చరిత్రలో అసలు జరగనే లేదనే కాదు. ఉదాహరణకు ఛత్రపతి శివాజీ మొగలులు బలవంతంగా మతం మార్చి, మహమ్మద్ కులీఖాన్ అని పేరు పెట్టిన తన సేనావతి నేతాజీ పాల్కర్‌ని సనాతన హిందువులు వ్యతిరేకించినా పట్టుబట్టి స్వధర్మంలోకి తిరిగి తీసుకొచ్చాడు. చైతన్య మహా ప్రభు ప్రభావంతో చాలామంది మహమ్మదీయులు భక్తి ఉద్యమంలోకి వచ్చి చేరారు. వివేకానంద స్వామి మార్గరెట్ నోబుల్‌కి బ్రహ్మచర్య దీక్ష ఇచ్చి నివేదితగా పేరు మార్చాడు. మిస్ మాడలైన్ స్లేడ్ మహాత్మాగాంధీ ప్రభావంతో మీరాబెన్ అయింది. అన్నట్టు వీరబ్రహ్మంగారి ముఖ్య శిష్యుడు సిద్దయ్య కూడా మహమ్మదీయుడే. ఇలాంటి దృష్టాంతాలు ఇంకా చాలా ఉన్నాయి. కాని అవన్నీ వ్యక్తిగతమైనవి. ప్రత్యేక పరిస్థితుల్లో ఫలానా ఒకరి విషయంలో జరిగిన మతాంతరీకరణలే తప్ప ఒక నిర్దిష్ట విధానంతో, సామూహికంగా జరిగిన 'ఘర్ వాపసీ'లు కావు. ఆధునిక కాలంలో 'శుద్ధి' ప్రక్రియకు ఆద్యుడు ఆర్యసమాజ్ సంస్థాపకుడు దయానంద సరస్వతి స్వామి. 1877లో డెహ్రాడూన్‌లో జన్మతః మహమ్మదీయుడైన వాడికి వైదిక 'శుద్ధికరణ' చేసి 'పునరాగమన' ప్రక్రియను చేపట్టిన దాఖలాలు లేవు. ఆ మాటకొస్తే ఆర్య సమాజానికి పవిత్ర గ్రంథం అయిన సత్యార్థ ప్రకాశ్‌లో అన్య మతాల సిద్ధాంతాలతో సహా ఎన్నెన్నో అంశాలను చర్చించిన దయానంద స్వామి ఎందువల్లో గాని 'శుద్ధి' విషయం ప్రస్తావించలేదు.

నిస్సహాయస్థితిలో బలవంతంగా మతం మార్చబడ్డవారు తిరిగి స్వధర్మంలోకి రావడానికి అసలు ప్రాయశ్చిత్తాలతో పనిలేదు. అన్య మతాల్లో పుట్టిన వారినీ ఏ ప్రాయశ్చిత్తమూ లేకుండానే హిందూ మతంలోకి తీసుకోవచ్చు. బయటికి వెళ్లే ముందు ఏ కులంలో ఉంటే వెనక్కి వచ్చాకా అదే కులం పొందుతారు - అన్న దార్శనిక వైఖరి వెలిబుచ్చిన వివేకానంద స్వామికి దేవుడు మరికాస్త ఆయుపును, ఆరోగ్యాన్ని అనుగ్రహించి ఉంటే బహుశా ధార్మిక రంగంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చేవాడే.

హిందూ సమాజం అంతటి అదృష్టానికి నోచుకోకపోతేనేమి? మరణానికి కొద్దికాలం ముందు వివేకానందుడు పైన ఉటంకించిన అమూల్యాభిప్రాయాన్ని ప్రకటించిన సమయానికే ఇంకొక మహాస్వామి ఇంచుమించుగా అదే పనిలో నిమగ్నమై ఉన్నాడు. తన గురువు దయానందుల వారు చూపిన 'శుద్ధి' మార్గంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేసేందుకు అనంతర కాలంలో ఆయన పెద్ద ఉద్యమమే నడిపాడు.

## आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना के तत्वावधान में आयोजित विद्वत समागम में विदुषी एवं विद्वान महानुभाव सभा को सम्बोधन करते हुए



Dateof Publication 2nd & 17th of every Month, Date of posting 3rd and 18th of every month

र्यजीवन 18-03-2016 Registered-Reg. No. HD/783/2015-17 RNI.No.52990/93

హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక

Editor: Vithal Rao Arya, M.Sc. LL.B., Sahityaratna

Arya Prati...hi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad-95.

Phone No. 04 ... 753827, 66758707, Fax: 040-24557946

Annual subscription ... - విఠల్‌రావు ఆర్య, ప్రధాన్ సభ

To,

*Editor*, Arya S

5 Har man Roa

elhi-110001

## विद्वत समागम में विदुषी एवं विद्वान महानुभाव सभा को सम्बोधन करते हुए





## विद्वानों का सम्मान करते हुए सभा मंत्री हरिकिशन वेदालंकारजी








## विद्वत समागम में विदुषी एवं विद्वान महानुभाव सभा को सम्बोधन करते हुए






THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR

*Editor*: Vithal Rao Arya ● acharyavithal@gmail.com, Mobile : 09849560691

సంపాదకులు : శ్రీ విఠల్‌రావు ఆర్య, ప్రధాన్, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్‌బజార్, హైదరాబాదు-95. Ph: 040-24753827, Email : acharyavithal@gmail.com

संपादकः श्री विट्ठलराव आर्य प्रधान सभा ने सभा की ओर से आकृति प्रेस चिक्कडपल्ली में मुद्रित करवा कर प्रकाशित किया ।

प्रकाशकः आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-95.